The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

102736

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౬

GOLKONDA PATRIKA

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో వెలకు పరిమితి లేదు

HYDERABAD Dn) THURSDAY 8 2-1934

సంపుటము ౮ } శా శ. ౧౮౫౫ శ్రీముఖనామసం॥ మాఘ బ॥ ౯ గురువారము ౭-౫-౧౩౪౩ ఫ { సంచిక ౭౬

సంస్థానపతి రక్షణశాసనము ప్రజాభిప్రాయ వైఖరి

శ్రీ నటరాజన్ గారు,

సంపాదకుడు, "ఇండియన్ సోషల్ రిఫార్మర్"

సంస్థానపతి రక్షణ శాసనమును గూర్చి విమర్శించుటకై సమావేశమైన భారత సంస్థాన ప్రజా మహాసభకు అధ్యక్షులుగా నుండిన, ఇండియన్ సోషల్ రిఫార్మరు పత్రిక యొక్క సంపాదకులగు శ్రీ. నటరాజన్ గారు ఆశాసనము అవసరమే లేదని భావించిరి. వారి ఉపన్యాసమునందలి సారభాగములు క్రింద ఈయబడుచున్నవి

మొదట నటరాజన్ గారు కొన్ని దేశీయ సంస్థానములలో అచ్చటి ప్రజల సంఘ క్షేమాభివృద్ధికై అవలంబింపబడుచున్న సంస్కరణలను వర్ణించిరి. ప్రారంభవిద్యను జీవనములను ప్రభుత్వోద్యోగము [illegible] బోధించుటకు విర్పాటు చేయుట. స్త్రీలకు ఆస్తి వారసులుగా పొందు హక్కు కలదని [illegible] చేయుట, పంచాయతీలు [illegible] దమును [illegible] రాజశాసన సిద్ధమైన హక్కులను తీసివేయుట—ఇవి బరోడా సంస్థానములో సాధింపబడిన సంస్కరణలలో కొన్ని [illegible] ముసుగు వెళ్ళించుట [illegible] ఎంతమాత్రము గాని సేవింపరాదని శాసించుటలో దేశీయ సంస్థానములలో కల్లా భావనగరు సంస్థానము ఒకటియే. హరిజనుల కొరకు నెలకొల్పిన [illegible] సాధించుటకై ఘనతవహించిన తిరువాన్కూరు మహారాజాగారు చూపిన [illegible] అజ [illegible] దేశీయ సంస్థానము [illegible] ఇండియాకు [illegible] మటుకు మార్గదర్శకమైన ఉదాహరణము. మైసూరుగూడ ముందుకు పోవుచున్నది [illegible] కొలము [illegible] చుటకు యత్నించుచున్నారు. [illegible] వారి సొంతయింటిలో బోధా [illegible] అచరణము కలిగి, స్త్రీలకు స్వాతంత్ర్యము [illegible] పక్షమునకు అత్యధికమైన ప్రోత్సాహము [illegible] ఈవిధముగ ముఖ్యములైన సంస్కరణలను ప్రవేశపెట్టుటవలన—వాటిలో (సంస్థానములలో) రాజ్యాంగ సంబంధములైన పరిస్థితులు ప్రాతకాలపు వాటివిగానున్నను—సంస్థానములు మేలుచేయు కార్యములను చేయుటకు అవకాశము [illegible] గలవని తనకు నమ్మకము గలదని నటరాజనుగారు చెప్పిరి. కొన్ని సంస్థానముల యెడల వ్యర్థదోష మంచిపనులు చేయుటకు వారికిగల గొప్ప అవకాశమును ప్రజ్వరిల్లజేయుటకై [illegible] వీకార్యమునకు గాని తాము ప్రోత్సాహము నొసగగలవాడనని నటరాజనుగారనిరి

ఇట్లు సంస్థానములలో చేయబడిన సంస్కరణల నెరిగించి నటరాజనుగారు సంస్థానపతి రక్షణ శాసనమును గూర్చి ముచ్చటించిరి. ఇండియా ప్రభుత్వమునందలి [illegible] ఇండియాలోపల జరుగువాటిని మాత్రమే విచారించు వర్తకులు [illegible] ఇండియాలో ఒక ప్రదేశమునకు వారియొక్క ప్రదేశమునకు రాజ్యాంగ విషయములు సంబంధించినంతవరకు విరోధము లేదని ఒప్పుకొనుచున్నారు. అయినను [illegible] భారత సంస్థాన ప్రజలు బ్రిటిషు ఇండియా ప్రజల [illegible] ఎముకలలో ఎముకలై, కండలలో కండలైయున్నారు—అభారత సంస్థానములలో అభివృద్ధిని సాధించుటకై ప్రయత్నించుచున్నవారిని బ్రిటిషు ఇండియా ప్రజలను పత్రికలను శిక్షించుట ను జేయుటలో పరిణమింపగల [illegible] యదలచుట ఆశ్చర్యకరము అని నటరాజనుగారు దలచిరి

రాజశాసన విరుద్ధమైనపని యొకటి సామాన్యుడు [illegible] అభిప్రాయము అస్పష్టముగా అన్నిపనులకు [illegible] ఒక్కడు విద్యార్థి [illegible] రాజ్యము [illegible] ప్రాతపాదన బ్రిటిషు యిండియాలో "పరిపాలనమును నిందచేసి అపహాస్యమునకు గురి చేయుట" అను దానికి అనేకములైన దోషములు [illegible] అనేక సంస్థానములలో—వాటి [illegible] ఎక్కువగా [illegible]—దానిబట్టి [illegible] బ్రిటిషు ఇండియాలో లేనివిధమున సంస్థానములలో [illegible] మంచిగాని [illegible] పరిపాలనకూడ [illegible] సంబంధించినంత [illegible] విమర్శింపబడుచున్నవి

[illegible] కలిగిన నగరము [illegible] సంగతులు. [illegible] విమర్శ నుండి తప్పించుకొను దోషము [illegible] రాజ్యములో 'అత్యున్నత [illegible]' యుండుటాపత్తికి [illegible]

గనుపించుచు అన్ని దేశములలోను అన్ని కాలములలోను మకుటధారులు గుట్టును [illegible] ఆధ్యాంకరజ్యోతి ఇండియాలోని రాజులను వదలిపెట్టదు. వారుగొప్పపదవియందు నున్నందుకు అది జరిమానా. తమకును బయటిప్రపంచమునకును మధ్య తమరాజ్యమందు అన్ని తెగల అభిప్రాయముల పక్షమునకు ప్రతినిధులుగల శాసనసభలు అడిగినప్పుడు చేసిన ప్రతికార్యమునకును జిమ్మేవారిగానుండు మంత్రులను నియమించుటయే ఒకటి రాజులు ఆ జ్యోతినుండి తప్పించుకొనుటకు నమ్మకమైన మార్గము. ఇండియాలోనైనను ఈ విధముగ చేయబడినచోట్లలో మకుటధారులు విమర్శలనుండి తప్పించుకొనినారు. నియమబద్ధమైన రాజ్యాంగము రాజునకును; ఒకడే రాజునకును, ఒకడే రాజు పరిపాలన చేయుపద్ధతికిని పవిత్రతనాపాదించుననుటకు ఈ మధ్య సర్ స్టాఫోర్డ్ క్రిప్స్ అను లేబరుపక్షవాది బకింగుహ్యాం రాజనగరము' నకు కళంకమారోపించు ఒకమాటఅనినపుడు అందరికిని వచ్చినకోపమే నిదర్శనము.

సంస్థానములు ఇప్పుడు ఏస్థితిలోనున్నవో ఆదేస్థితిలో ఎప్పటికిని యుండజాలవనియు, ఆ పరిస్థితులలోనే యుండుట వలన దేశమునకు కీడనియు సర్ శామ్యూల్ హోరుగారు (హోం. మెంబరు) గారు తలచుచున్నారు. ఇది ఎందుకో తెలియదుగాని ప్రభుత్వమునందు జిమ్మేదారీగల యొక మంత్రి యిట్లు తలచుట చాల ఆశ్చర్యకరము.

సరియైన పద్ధతిలో పరిపాలన జరుపని సంస్థానములకు "సార్వభౌమ ప్రభుత్వము" [ప్యారమౌంట్ పవర్] రక్షణ యొసగవలయుననినగాని అవి స్థిరముగాను సంపన్నములుగాను ఉండుటకు సాయము చేయవలయుననినగాని కొరిగానైనను నియమబద్ధమైన పరిపాలన చేయునట్లు వాటికి సలహా నిచ్చుటకై తనకుగల గొప్పశక్తిని వినియోగించుట ఉత్తమోత్తమమైన మార్గము ఇప్పుడు నేను చెప్పినట్లు తమనుగూర్చి విమర్శలు చేయబడుచున్నవేమని రాజులు మండిపడుచున్నారని నేనూహింతును అట్లైనచో నేనిపుడు చెప్పినది ఒకటే వారిని విమర్శనుండి నమ్మకముగా తప్పించగల మార్గము.

మఱియిప్పటికి మాత్రము నేను [illegible] గొప్పది, జిమ్మేదారి ఎక్కువగాని గ్రహించిన వార్తాపత్రికా సంపాదకులకు చెప్పవలసినదేమనగా ప్రభువుల సొంత విషయములను విమర్శించుట సాధ్యమైనంతవరకు వదలుకొనవలెను. ఏలనగా వారివిమర్శకు ప్రయోజనము పరిపాలనలో అభివృద్ధిని సాధించుటయైయున్నది. యిపుడా యుద్దేశ్యము లేనిచో ఎప్పటికైనను సాధింపవలసినదదియే రాజుల సొంత విషయములను విమర్శించుటవలన అసలు ఆ ఉద్దేశ్యమునకే భంగము కలుగును. నిప్పు [illegible] ఎన్నటికిని [illegible] అని యొకనినిగూర్చి చెప్పుట మంచిగా నడుచుకొనునట్లు అతనిని ప్రోత్సహించుటకు మార్గము కాదు. గొప్పగొప్ప మతము లన్నియు మనందరిలో కూడ—చిన్నపెద్ద భేదము లేక—దివ్యజ్యోతియొక్క ఆరాధకులు కలదని బోధించుచున్నవి. అజ్యోతియున్నను మహాభాగ్యమునకై ప్రకృతిగల గుణములు [illegible] [illegible]

కొన్ని సంస్థానములలో సాధింపబడిన అభివృద్ధితక్కువ [illegible] దానివలన వాటి యొక్కయు దేశమునకు యొక్కయు రాజుల [illegible] అనుకూలమైన ఫలితములు కనబడినవి. లక్ష్మణరేఖగా అట్లు [illegible] కారణము నేను జాతులకును జాతీయములకును వర్తించునట్టి కాలాను గుణముగ సుస్థిరమైన నమ్మకము మాత్రమే [illegible] అను నొకనియమము రాజ్యములకు కూడ వర్తించును. [illegible] నుండి తమ్ము రక్షించుకొనుటకు కాలమునుబట్టి పరిణమించి రాజులు తమ యోగక్షేమ [illegible]

క్షేమస్థైర్యములకుగాను [illegible] తేజాలవు. ఇండియాప్రభుత్వ

కలిన్నియు సంస్థాన విషయములకు విమర్శించుట [illegible] మానుకొన్నను ఇండియా వెలుపల బ్రిటిషు యిండియా వార్తాపత్రికలు [illegible] భారతీయ పత్రికలకంటె అధికముగా సంస్థానాధిపతులను విరివిగా దూషించును; వార్తాపత్రికలకు [illegible] గ్రంథ ప్రకాశకులున్నారు.

ఒక సంస్థానాధిపతి తన ముద్దుపావురముల పెండ్లికై మొన్న మొన్ననే ౨౦౦౦౦ రూపాయలు ఖర్చుపెట్టెననిగాని ఇంకొకరు బిచ్చమునకై పోవుచుండగా తన సంస్థానమందలి చీమలన్నింటికి భోజనము పెట్టుటకై పన్నులవేయు [illegible] చేయుటయను విషయమును ఆలోచించుటకు తన శాస్త్రజ్ఞులనందరిని రావించెననిగాని, వారి రాజనగరముల అంతఃపురములను స్త్రీలు ఘట్టలు ప్రాకంబి యున్నారనిగాని అంతఃపురములో ఎవరో మాయమైరనిగాని—ఇవన్నియు ప్రతిరోజు జరుగుచున్నట్లు, ఇంకొకరి మోటారు గ్యారేజిలో ౩౦౦ మోటారుకారులు గలవనియు, వాటిలో [illegible] కొన్ని రోడ్డుపై కాయలనియుగాని; ఇంకొకరికి తండ్రి తనపనులు పులిచ్చుట అలక్ష్యమగుచున్నదని ౨౦౦౦ రూపాయలు ఖర్చుచేసి కలకత్తాలో ఒకసారు కొనెననిగాని; ఇంకొకరు బంగారు అప్పుచేయగా పాప పరిహారమై జనులందరు చూచుచుండ దానిలో తొలగిపోయెననిగాని—ఇండియాలోని సంస్థానాధిపతులను గూర్చి చెప్పుటవలన వారి కీర్తిగాని గౌరవముగాని వృద్ధిచెందజాలవు. ఇదంతయు ఇంగ్లాండులో ప్రచురింపబడిన ఒక పుస్తకమునుండి గైకొనినాను. దానిని యిండియాలోకి తేరాదని ఈమధ్య నిషేధింపబడినది. కాని నిషేధమునకు ముందే చాలాప్రతులు ఇండియాకు చేరినవి. ఇంతయును సార్వభౌమ ప్రభుత్వమేగదా బ్రిటిషుప్రభుత్వమేను మరియది ఇంగ్లండులో ప్రకాశమునకు తేబడు ఈ పెక్కు అవమానకరములగు అపహాసములనుండి సంస్థానాధిపతుల నేల రక్షింపరాదు? ఈ దేశములో వ్రాతలేనిగాని సంస్థానాధిపతులను నాగరిక ప్రపంచ దృష్టిలో వారినిగురించి ఇతర దేశములలో వ్రాయబడిన విషయములు చేసినంత అవమానమును చేయలేవు. భారత సంస్థానాధిపతులు తమసంస్థానములలో అధమపక్షము తమ దేశములో నున్నంతకాలము వారినిగూర్చి వ్రాయబడిన దానివల్ల నష్టము లేకుండెను. అయితే ఇప్పుడువారు ఎక్కువమంది ఇంగ్లాండుకు పోవుచుండుటవలన పైన పత్రికలు వ్రాయబడినటువంటి అపకీర్తులు వారిని యావద్భారత జాతిని అపనిందపాలు చేయకతప్పదు. ప్రపంచమునందు అందరి నోళ్ళను మూసివేయజాలమని భారతీయులలో సామెతగదా! దేశము వెలుపల అపవాదము ఘోషింపబడుచుండ ఇండియాలో చిన్నవిమర్శలను అణగద్రొక్కుట వలన ప్రయోజనము లేదు.

శాఖా చంక్రమణము ముగించి ప్రస్తుతమగు భారత సంస్థాన రక్షణ శాసనమును గూర్చిన చర్చకు వచ్చెదము ఇప్పటి చట్టము తమకు నిజముగా రక్షణ యొసగుటలేదని సంస్థానములు తనకు చెప్పినారని సర్ శామ్యూల్ హోరుగారు చెప్పినారు. ఇప్పటిచట్టము నిజముగా తమకు రక్షణ యొసంగుటలేదని ఏసంస్థానాధిపతి చెప్పినాడో వారు చెప్పలేదు. ప్రశ్నించవలసినది. ఇప్పుడున్న చట్టముగూడ సంస్థానాధిపతుల కోరికపైననే అంగీకరింపబడినదని యిదివరకు చెప్పబడెను. అయితే సంస్థానాధిపతు లందరిలోను గొప్పవారైన వారిలో నొకరు ఘనతవహించిన నైజాము దానిని కావలయునని కోరలేదనియు, అంతేగాక అదిపనికి అనిష్టమైనదనియుగూడ చెప్పగా నేను వినియున్నాను. [illegible] యితరులుగూడ కలరను సందేహములేదు. ఇండియా శాసనసభలో జరిగిన కార్యక్రమమందు సంస్థానరక్షణ శాసనమును గూర్చి చర్చకంటె ముందు ప్రస్తుత పరిస్థితిని సంగతిశాసనములో నొక సవరణ చేయు నుద్దేశ్యముతో నిర్ణీతమైన చిత్తుచట్టమును గూర్చి చర్చ జరిగెను. ఈ చిత్తుచట్టము తయారుచేయుటకుముందు టారిఫ్ బోర్డు (ఎగుమతుల దిగుమతులపై పన్నులు వేయవలసిన [illegible]) [illegible] నొక పలుకాకపోయినను ప్రత్యేకమునకు [illegible] యాయవలెనా, కూడదా అని జాగ్రత్తగా పరిశీలించినది ... ఇప్పుడుండు చట్టముతో తృప్తిచెందక దానికంటె తీక్షణమైనదానిని కోరిన సంస్థానములకు ఆ కోరినదానిని యియ్యవలెనా [illegible] విచారణ ఏమైనను చేయబడెనా? అభివృద్ధిమార్గములు [illegible] సంస్థానములు [illegible] యీ శాసనమును రక్షణగాను ఎన్నటికిని గోరవు అని తమకు తామే రక్షించుకొనగలవు అనువాటిని [illegible] ప్రతికాని విమర్శింపను. రక్షణ గోరువని మనస్ఫూర్తిగా తలచగల సంస్థానములే, వాటిలో అనేకములకు సరియైన సమయములో చేయబడిన విమర్శ, కొంచెము గడుసైనను అవివేకపూరిత సందేశము [illegible] వచ్చులోనూ మంచిస్థితికి వచ్చుటకు ఉపకరించగలదు

[illegible] భిన్నాభిప్రాయములను ఖండించకుండ [illegible] ములు ఉద్దేశ్యములను పరిశీలించి ప్రజలందరికి తెలిపి నమ్మకమును పొందవలెను. సగము ప్రభుత్వపక్షమైన పత్రికలో దానిని ఖండించలేదని నేను [illegible] విమర్శించిగల విమర్శ లను సూచించుచున్నవి. [illegible] సన్మానించి యుండినను [illegible] విస్పష్టము [illegible]— సంస్థాన ప్రభుత్వములకు [illegible] ప్రయోజనము [illegible] [illegible]

కాంగ్రెసు పత్రికలవారును వ్రాసిన వ్రాతలలో కొన్నిటిని చదివి యుచే జాలా తక్కువ సంస్థానములలో మాత్రమే నిర్బంధ శిక్షను మహారాజాగారు చూపించియుండిరని యందరును అభిప్రాయపడవచ్చును. పైన తెలుపబడిన యొక్క వాక్యములలో ఆరోపింపబడిన దోషములకు కారణములు చూపించిన వాదములను ఖండించినారు. అంతేకాదు వారు ఆ శాసనమునకు కావలసిన కారణములను చూపించినారు. ప్రజాప్రతినిధుల యభిప్రాయము తెల్పబడినది. అట్టి వారిలో ప్రాయమిక్కిలి పెద్దవారును బాధ్యతగలవారును కొందరున్నారని స్పష్టముగా చెప్పినారు. ఎవరో ఒకరిద్దరు బంధింపబడి యున్నారు. అదిగాక వారు శిక్షింపబడుటకు క్రొత్త శాసన మక్కరలేదు. మొన్న ఒకరోజున అదివరకు పూర్వమే ఆరోపణ మోపబడినందుకు హిజ్ హైనెస్ చక్రవర్తిగారు ఒకరిని శిక్షార్హులను చేసినారు. వారివలెనే సంస్థానాధిపతులేల చేయరాదో నాకు తెలియకున్నది.

సర్ హ్యారీ హేయిగుగారు మరియొక ఆశ్చర్యకరమైన వాక్యము చెప్పిరి. సంస్థానములలోని పరిస్థితులను సరిచేయుటకు సార్వభౌమ ప్రభుత్వమునకు మాత్రమే గలదనియు, ఇంకొకరికి లేదనియు సూచించినారు. కొన్ని సంస్థానములలో అపకీర్తికరమును దుర్భరమునగు దుష్పరిపాలనము ఉండవచ్చునేమో. అప్పుడు ఆ పరిపాలన దౌర్బల్యము కల్పించుకొనుటకు ఆవశ్యకతయున్నదని కొందరు చెప్పవచ్చును. మంచిదేకాని అట్టి పరిస్థితులు దయించినపుడు బ్రిటిషు యిండియాలో బాధ్యతలేని జనులు అట్టి జోక్యమునకై తలను దూర్చుటకు పేముపట్టవలెనని వాదింపరాదు. అట్టి జోక్యము కల్పించుకొనుటకు విర్పాటు చేయుటకు నియమబద్ధమైన మార్గము గలదు. రాజ్యాంగ శాసనమునుబట్టి ఏర్పడిన ఆచారము ప్రకారము సార్వభౌమ ప్రభుత్వము యొక్క చర్యచే దానిని సాధింపవచ్చును. జట్టులు వచ్చి దండెత్తి రాజ్యములను నిషేధించుటకైనచో ఈ వాదము ముక్కియుక్తమే. ఆసందర్భమునకూడ సంస్థానముల ప్రజలు చేయవలసిన విధిని నెరవేర్చుటకై సార్వభౌమ ప్రభుత్వమును పురిగొల్పుటకు జట్టులు ఒక క్షేమమార్గముగా నెప్పును.

ఈ ప్రజలు ఆందోళన చేయకపోయినను, జట్టులుగా పోకపోయినను, మరేవిధముగాని ప్రభుత్వములు తమ పరిపాలనలో సర్వము బాగున్నదని నమ్మియుండుట అసాధ్యము. గుంటలు చేయకపోయినను — ఆకొన్ని ప్రభుత్వములు తమ పరిపాలనాపద్ధతులు మంచిగానే యున్నవని నమ్ముచుండును. వార్తాపత్రికా విమర్శ విషయముకూడ ఆందోళన స్వరూపము, అవిద్య అధికముగానుండు అంత్రకంటె అధికతరమైన అవిద్యగల స్థానములగు సంస్థానములగల ఈ దేశములో పత్రికలలో విమర్శ నిష్ప్రయోజనమైనది. అటుకాక సంస్థానాధిపతులను నిర్బంధింపజేసిరి అని అడుగుటకు అధికారము గలవారు సార్వభౌమ ప్రభుత్వము ఒకటేయని మన మంగీకరింతుము. కాని పత్రికలలోను ఉపన్యాసములలోను విమర్శలు సలుపువారలు దుష్పరిపాలనను నిందాకరమైనంతమాత్రము భావించకుండుట అప్రభుత్వము జోక్యము కల్పించుకొనవలసిన ఆవశ్యకము లేకుండ జేయవచ్చును.

[అఖిలభారత సంస్థాన ప్రజా మహాసభయొక్క జనరల్ కార్యదర్శియగు బల్వంతరాయ్ మెహతాగారి యొక్కయు, కార్యదర్శియగు మణిశంకరయస్ త్రివేదిగారి యొక్కయు అభిప్రాయములు ఈసారి సంచికలో యీయబడును.]

—గో. సం.]

భారత శాసన సభలో చర్చ

జనవరి ౨౯వ తేదీనాడు ఫలహారానంతరము భారత శాసన సభలో ఇండియా ప్రభుత్వమువంతు హోంమెంబరగు సర్ హ్యారీ హేయిగుగారు సంస్థానరక్షణ శాసనమును సెలెక్టు కమిటీయొక్క విచారణకై పంపవలసినదను తీర్మానమును ప్రతిపాదించినప్పుడు సభ్యులుకాని జనులు కూర్చుండు గ్యాలరీల సంస్థానప్రజల ప్రేక్షకులు ఉండిరి.

హోంమెంబరు

శాసనముయొక్క పూర్వచరిత్రను సంక్షిప్తముగా చెప్పుచు హేయిగుగారు పోయిన సెప్టెంబరు నెలలో శాసనసభలో జరిగిన చర్చయొక్క ఫలితముగా శాసనము ప్రజాభిప్రాయమునకై పంపబడెను. ఇండియా ప్రభుత్వమువారికి చేరిన అభిప్రాయములవలన ప్రజలు ఈ చట్టమునకు అనుకూలురుగా నున్నారని తేలినది. బ్రిటిషు యిండియాలోని జనులు సంస్థానములపై ఆక్రమాందోళన చేయుచుండ నిరోధించుటకు శాసనము ఉద్దేశింపబడినది. బిల్లుద్వారా నొసంగబడుచున్న అధికారములను మూడు విభాగములు చేయవచ్చును. [౧] సంస్థానములపై జట్టులుగా నిర్బంధించు శిక్షలు విధించు దఫాలు. [౨] సంస్థానములయొక్క ద్వేషము పురిగొల్పు పత్రికలను ప్రాజప్రోహమును పురిగొల్పు పత్రికలను నిషేధించుటకు దఫాలు [౩] సంస్థానములలో ఆందోళన చేయుటకై గడచు జనసమూహములను పోకుండ చేయుటకు జిల్లా మేజిస్ట్రేటులకు కొన్ని అధికారములు

ఈమూడు భాగములను సభవారు నిష్పక్షపాతముగ విచారించవలెనని హోంమెంబరుగారు కోరిరి. "మనము సంస్థానములలో స్వరంత్ర వ్యాఖ్యానమును వహించవలెను రాజ్యాంగపద్ధతుల ఎట్టివైనను — ఒకరి నిరంకుశ ప్రభుత్వమైనను, పల్వురి నిరంకుశ ప్రభుత్వమైనను, ప్రజా ప్రభుత్వమైనను మర్యాదయొక్కగను క్షేమమునవచ్చును. సంస్థానములు ప్రజాభిప్రాయమునకు తగినట్లు నడిపించుచున్నవని తెలుపబడుచున్నది. అందువలననే ఫెడరేషను విచారణము వచ్చినది. ఇండియా అంతటికి కావలసిన ఏకత్వము అభిప్రాయము ప్రారంభమైనయుడు ఫెడరేషను విధానము గురుతైనది. అయినను మరిద్వేషపూరితమును సంస్థానములను వ్యతిరేకమగు విమర్శ వాటి అభివృద్ధి కలిగించవలెనను బుద్ధితోగాక స్వార్థబుద్ధితో చేయబడుచున్నది." ఇట్టి విమర్శలపై చర్యగైకొనుటకు మాత్రమే ప్రస్తుత శాసనము ఉద్దేశింపబడినదని హేయిగుగారు చెప్పిరి.

హోంమెంబరు

శాసనము విషయమై వచ్చిన అభిప్రాయములను వివరించుచు అది ప్రస్తుత స్థితిగతులకు తగియున్నదని తెల్పిరి. ఫెడరేషను ఏర్పడి సంస్థాన ప్రతినిధులును బ్రిటిషు రాష్ట్రముల ప్రతినిధులును ఒక శాసనసభలో భుజముభుజము రాసుకొని సమయమున ఒకరాష్ట్రమునుండి మరియొకరి రాష్ట్రముపై ఆక్రమమైన ఆందోళన జరుగనిచ్చుట న్యాయముగాదు. ఫెడరేషనులో పరస్పరమైత్రియు స్నేహభావమును ఉండవలెనుగాన ద్వేషము విరుద్ధభావముకొను శాసనమును ఫెడరేషను సాంఘికముగా అనిలువలెను అది యిప్పుడే ఆవసరమను హెచ్చరికలను పేర్కొనబడెను.

కొన్ని ఆక్షేపణలకు సమాధానము మొసంగుచు హేయిగుగారు పత్రికలు చాల పలుమరు ఆగలవనియు వాని అధికారములను తగ్గింపవీలులేదనియు అంగీకరించిరి. కేవలము నిజసత్యములను తెల్పుటకును కొన్ని విషయములను తెలుపకదాచినందుకును మాత్రము చట్టముద్వారా పత్రికలపై చర్యగైకొను ఉద్దేశ్యములేదని హేయిగుగారనిరి. రాజద్రోహమును ప్రోత్సహించు యుద్దేశ్యములేని వ్రాతలకు చర్యగైకొనరాదని శాసనములో స్పష్టముగా నున్నది. అయినను ఈవిషయమును సెలెక్టుకమిటీలో విచారించి ఎంతవరకు అవసరమో అంతవరకే యుంచవచ్చును. అనవసరమైన అధికారములను శాసనము ద్వారా గ్రహించుటలేదని హేయిగుగారు తలచిరి. బ్రిటిషు యిండియానుండి చేయబడు ఆక్రమాందోళనల నిరోధించుటకే శాసనము ఉద్దేశింపబడినది కాని ప్రజల నిర్బంధించుటకు గాదు అని హేయిగుగారు చెప్పిరి.

శాసనమును ప్రతిఘటించినవారిలో సీతారామరాజుగారు మొదటివారు. ఎప్పుడుగాని ప్రజాభిప్రాయము అనగా అధికారుల యభిప్రాయమే యని అర్థమైనది; శాసనమును సెలెక్టుకమిటీవారి విచారణకు పంపుటకు పూర్వము రాజ్యాంగములో భారత సంస్థానముల స్థానము ఏట్టిదియను విషయమును సరిగా తెలిసికొనవలసియున్నది. రాజ్యాంగములో చిన్న సంస్థానములు పెద్ద సంస్థానములు గూడ ఒకే విధముగ చూడునను నమ్మకము సీతారామరాజుగారికి లేదు.

శాసనము అనవసరమని చూపించుటకై సీతారామరాజుగారు మదరాసు ప్రభుత్వమువారియొక్క అలహాబాదు హైకోర్టు జడ్జీలయొక్కయు అభిప్రాయములను ఎత్తి చూపెను. సార్వభౌమ ప్రభుత్వముయొక్క మేలును జాగ్రత్తగా గమనించుచు సంరక్షించుటకు వివిధ సంస్థానములలో ఏజంట్లను నియమించుచు వచ్చెనని సీతారామరాజుగారు దూషించిరి.

కొంతమంది సంస్థానాధిపతులు తాము సూర్యవంశీయులమనియు మరికొందరు తాము చంద్రవంశీయులమనియు చెప్పుకొనుచు ఎవరికిగాని బాధ్యులుగాకయున్నారు. కొన్ని సంస్థానములు జాగీరుగా ఉండు వారి కాలములో రివిన్యూ యినస్పెక్టరు చే స్థాపింపబడినవి. సంస్థానప్రజలు తమ కష్టసుఖములను బ్రిటిషు యిండియాలో దప్ప మరెచ్చటను మొరపెట్టుకొన వీలులేదు. వారికి బ్రిటిషు ప్రభుత్వమువారికి ఒప్పందము కలిగించుట చేత నే ప్రయోజనమును కలుగును, సంస్థానములనుండి లాభము కలుగును.

సంస్థానములను ప్రజాభిప్రాయమునుబట్టి నిరంకుశపాలనమును ప్రజోపయుక్తమైనదానిగా చేయుటకు కావలసినంత అవకాశమున్నది. అందువలన సంస్థానములను మేము మేలుచేసే కోరుచుంటిమని సీతారామరాజుగారు చెప్పిరి. మైసూరు సంస్థానములో విద్యాభివృద్ధి, కొచ్చినుయొక్క సంపద బరోడాలో సంస్కారములు — ఇవన్నియు బ్రిటిషు యిండియాలో ఏరాష్ట్రమునకుగాని తీసిపోవు. మరి శాసనము వలన అవసరము కలదాయని సీతారామరాజుగారు అనుమానించిరి.

సర్ మహమ్మద్ యాకూబ్ గారు

బ్రిటిషు యిండియాలో చాలా పత్రికలు సంస్థానముల నుండి లంచములను పొందుచున్నవి. అట్టిదానిని అపవదింపవలెను. ఫెడరేషను తప్పక రావలసినదే కానను అది ఏర్పడబోవుచున్నది గనుక ఫెడరేషనులో చేరు భాగములకు రక్షణ మవసరమే, ఇంతవరకు యిదివరకు చేయబడిన సంస్థానాధిపతి రక్షణ శాసనము నిష్ప్రయోజనమయినది. ఇంతవరకు ఆ శాసన సహాయమును పొందుటచే సంస్థానాధిపతుల కేమిలాభము కలిగినది? ఇప్పటి క్రొత్తశాసనమువలన చిన్న చిన్న జమీందారులకుగూడ రక్షణ యొసగబడవలెనా యను విషయమును గూడ సెలెక్టుకమిటీవారు చక్కగా విమర్శింపవలెను. అని యాకూబుగారు కోరిరి.

రాజాబహదర్ కృష్ణమాచారిగారు

సంఘముచేయు బుద్ధితో సంస్థానములలోను సంఘములుగా ప్రవేశించి ఆందోళనముచేయువారిని శిక్షించుటయే శాసనముయొక్క ఉద్దేశ్యమయినచో తాను శాసనమును సమర్థించెదనని రాజాబహద్దర్ కృష్ణమాచారిగారు చెప్పిరి. కాని పత్రికలకు సంబంధించిన దఫాలు తీసివేయవలెను. పత్రికల స్వాతంత్ర్యమును తగ్గింపరాదు. సంస్థానములో బలముగల పత్రికలు లేవు. బ్రిటిషు యిండియాలో పత్రికలను రక్షించుకొనుచో సంస్థానప్రజలు తమకష్టములను ఎవరితో చెప్పుకొనవలెను?

ఏసంస్థానమువారు యిట్టిబిల్లును కోరిరని ఆయన అడిగెను. తనకు తెలిసినంతవరకు ఎవరుగాను కోరలేదని ఆయన చెప్పెను. అంతట హైదరాబాదు విషయము మొదటగా ఆధ్యక్షస్థానమునందున్న యువాధ్యక్షుడగు ఏ. ఎం. చౌదరిగారు, అది తగదనిరి. అంతట సంస్థానములచేరితే వాటిలో పరిపాలనయొక్క బాగోగుల విచారించుట తగునా తగదాయను విషయముపై చర్చజరిగి శాసనసభవారికది తగదని నిర్ణయము చేయబడెను. పిదప కృష్ణమాచారిగారు తమచర్చను సాగింపుచు ఇప్పుడున్న పత్రికాశాసనము సుస్థిర ప్రేరితమగు విమర్శనకై శిక్షించుటకు చాలియున్నదనియు క్రొత్త సంకెలలు అనవసరమనియు, కొందరు చెడువారిని అందరిని శిక్షించుట న్యాయముకాదనియు, సంస్థానాధిపతుల వ్యక్తిత్వముపై దూషణలు నాపోకించకుండ రక్షణమునొసగుట చాలకష్టమేగాని వారి పరిపాలనలను విమర్శింపకుండ రక్షణము నేర్పరచుట తగ కష్టముకాదనియు ——— చెప్పిరి. వారిచర్చపూర్తికాకమునుపే, ఇంతటితో సభ ఆనాటికి ముగింపబడెను. తిరిగి సోమవారము అనగా ఫిబ్రవరి ౫వ తేదీ సభ ప్రారంభమగును.

— —

జిల్లాల వార్తలు

పమ్మిగ్రామము వార్తలు

(స్వకీయ విలేఖరి) ౨౯-౪-౧౯౪౩

వర్తకుల కష్టాలు తొలగుట

ఈ గ్రామము ఖమ్మం తాలూకాలో కలదు. ఇచటి రైతులకు విశ్వాసము. ఇది రోడ్డు సమీపముగా లేకపోవుటచేత ఇచటికి విశేషముగా అధికారులు రారు. ఇచటి వర్తకులకు పోలీసు పటేలుగారిచేత కలుగు బాధలను అధికారులవద్ద మొరపెట్టుకొనిరి.

రైతులకష్టాలు

రైతుల కష్టాలు పట్వారీగారి వలన కలుగు బాధలను మానుకొనుటకు వారికెవరు మార్గము చూపించువారు లేరు. వారికి స్వయముగా వుదయించదు. సర్కారీ రకము చెల్లించి తే రైతులకు రశీదునియరు. పేరునకు పట్వారీగారి కుమారుడు గుమాస్తాకొనిపని అంతయు పట్వారిగారే చేయుదురు. నిజము కనుగొనదలచినవారు గ్రామంలో విచారించినచో తేటపడగలదు. ఇంకా అనేకచర్యలుగలవు. దయామయులైన అధికారులు రహస్యముగా తెలిసికొనిన తెలియగలదు, పేదలగు రైతుల ఇక్కట్టులు తెలియగలవు.

ఆలంపూరు

పైరు

స్వకీయ విలేఖరి

ఈ సంవత్సరము పునాసపంటలు సకాలమున వర్షము లేనందున ౧ రూ. లో ౪ అణాలు పండినది వేరుశనగ (బుడ్డల)ధర ౬ అణాలు మణుము, పూర్వము ౨ రూపాయిలు ౩ రూపాయిలు మణుముండెను. ఇప్పటికథచూడండి. కాలువ అంతే. జొన్నలకు పచ్చదోమ, పురుగుజాడ్యములు కలిగినవి అనేక తావుల మొలకలే యెగిరిపోవుటచే పంట సగటుపై పావులావంతే ఆనవలెను. గోధుమకు కుంకుమ తెగులు తగులుటచే ౨౦ సేర్ల విత్తనములు వేయగా ౫ సేర్ల త్రాటుగింజలు దొరకే అందాజావున్నది. ఇన్ని అణాలపంట అని యెట్లు నిర్ణయింపవలెను పొగాకుకు మల్లాబూడిది తెగులు తగిలినది. వాముయొక్క మొలకయైన మొలవకపోయెను. కడుపు నొప్పికింత వాములుదమన్న వాలుగూరులు కూలిపెట్టి మనిషిని పంపినా పెకెడుదొరకదు! సెనగలు మఖలో పుట్టి పుబ్బలో గిట్టెను. కొన్ని గ్రామములలో పురిటిచావు తప్పించుకొని కొన్ని మొలకలు ఇప్పుడిప్పుడు బుడ్లు పట్టుచున్నవి. ప్రత్తికథ చావుతప్పి కన్ను లొట్టపోయినట్లున్నది. ఆకారపుష్టి నైవేద్యనష్టి చెట్లు బాగానే కనబడుచున్నవి. కాని పంటలెక్క జమలేనిది. ఇది పంటకథ. రైతులు దిక్కులు చూచుచున్నారు. పన్నులు తగ్గలేదు. మాఫీలలో తృప్తికాదు. అప్పు నమ్ముకానదులేదు. పాతఅప్పులవాండ్లు భూతబలిగాండ్లవలె (బాకీలు) వత్తిడిచేయుచుండుట మాచినను పొరాడుచు రైతులు బెదరించుచున్నారు:

అన్వేతాలలు వచ్చినారు

మా తాలూకాకు విచిత్రమైన అన్వేతాలలు గద్వాల శివారునుండి కాటి మానవికూళ్ళలో పడినారు. మొదలు కర్రిపాడు గ్రామమునకు జిల్లాపురము వచ్చినారు. అసలు కథయేమన యెవ్వరో అన్వేతాలలు ఆరుదేవరులు వచ్చినారు. వారికి విశేష్యములతో సేవించవలెనని అట్లు చేయనివారు చెడిపోదురని కట్టుదిట్టముచేసినారు. ఒక గ్రామమునుండి యింకొక గ్రామమువారు అన్వేతాలను జేయుచున్నారు. తత్ఫలితము నిప్పుడు.

పశుల జాడ్యములు

అయా గ్రామములలో పశులకు గాలివాన వాకబునకు చున్నవి పిల్లలకు అమ్మవారు చనిపోవుచున్నారు.

క్యాతూరు దవాఖానా

ఇదివరలో క్యాతూరు గ్రామముపై దివిజన్ సాహెబులవారు దయచేసి చాల ప్రకటించినది వారమున కొకతూరి క్యాతూరుకు డాక్టరు వచ్చి మందులు జాడ్యస్థులకు మందిచ్చి పోవుచున్నారు [illegible] లేక ప్రజలు బాధపడుచున్నారు

గుత్తము మాయమైనది

ఈ క్యాతూరు గ్రామము పోలీసుపటేలు గుమాస్తా కిష్టయ్యగారి గుత్తము వివాహము సమయములను పెన్నతో లేవదీసికొని వెళ్లినారు. గొంత కాలముమాత్రము దయదలచి విడిచిపోయినారు. పోలీసులసాక్ష్యము మాయమగుచున్నదని యాశ్చర్యమగుచున్నది. గుత్తముచాల విలువగలదనియు సర్వాలంకారసంపన్నమైనదనియు గుమాస్తాగారు విచారసాగరములో మునిగియున్నారు.

పన్నులు

సర్కారువారు తాలూకా పరిస్థితులను గమనించి పూర్వపు బందోబస్తు రేట్లనే ఖాయపరిచి మియాదు అయిన బందోబస్తును రద్దుపరచదలచినారని వినుచున్నాము ఎంత సత్యమో తెలియదు కాని రైతులుమాత్రము ఆదినుండియు పన్నులను మేము భరింపజాలమనియే మొరపెట్టుచుండిరి

మహబూబునగరం తాలూకా

స్వకీయవిలేఖరి ౹౹ రపర్వర్ధి

భావివెంట వచ్చుట

ఈ తాలూకాలో ౨-౩ గ్రామములలో భూకంప చిహ్నములు కనబడినవి. అచ్చట భావులలో జనులు నీరు త్రాగుచుండగా నవి అకస్మాత్తుగా నబ్బాంగుటచే జనులు భీతులై ఎక్కడెక్కడ మెట్టెక్కిరో అట్టట్టు భావియు వారివెంటనెక్కెను. పొంగిపొరెను. కొంతసేపటికి మరల నింకిపోయెను. కొన్ని భావులలో నీరు పూర్తిగానింకిపోయెను.

గద్వాల వార్తలు

స్వకీయవిలేఖరి ౹౹ రపర్వర్ధి

జాతర

యథాపూర్వముగా నీసంవత్సరము గద్వాలజాతర కడు వైభవముగా జరిగినది. జనస్తోమము మిక్కుటము. సుమారు ౧ లక్ష మంది హెచ్చుగా వచ్చియుండును, కర్నూలు నుండియు మహబూబునగరము నుండియు రైళ్లు ౪దినములకు గూడ్సుబండ్లకన్న హెచ్చుగా జనులచే పార్సలు చేయబడియుండెను. కర్నూలునుండి దినము ౧-౨ స్పెషల్ రైళ్లుకూడ తిరిగినవి.

గద్వాల నగరముతో ఎలెక్ట్రిక్ దీపములు వెలిగించిరి రథోత్సవ మహోత్సవము [illegible] కాటకకష్టములు పీడించుచున్న, ఒకటి స్థానము నరసింహారావుగారిది ఇంకొకటి శేషయ్య గర్గయ్యగారిది మొత్తముదీనము గర్గయ్య సాహుకారు రూ ౬౦౦ లున్న పావళము రూ ౩౦౦ లున్న వసూలైనవని వినుచున్నాము

కొట్లాటలు

ఈజాతరలో కల్ల పెద్దలమాత్రము మహోద్రేకముతో జరిగినది! అచ్చటి సభాసదులు వచ్చినవారిలో నాటికి [illegible] వంతు త్రాగినవంతయు వొకచోపోసిన లింగమ్మ భావినిండి అలుగులు పారియుండెడిది

జూదము

ఈజాతరలో ఇస్పేటు (పేకులు) మానాఫ్ (Money off) మొదాటలాట ఎహకాలమునుండి రహస్యముగా నడుచుండుట అందరికిని తెలిసినరహస్యమే ఈ జూదమును పరిశీలించవలయుననిన సంభావనలకువచ్చిన కవులందరిచేత ముకాసు కొదనవచ్చును మేజామేజాకు ౧౦ రూపాయలనుండి ౨౦ వేలవరకు ఏర్పాటు ఇంటిలోపలికిపోయిన ౨ రూపాయల టికెట్టు వేనవేల రూపాయలమూటలు లోకి పెంచికలవలె యెగురుచుండును బ్రాందీ బుడ్లను కొనుము, కాఫీహోటలు నీగరేట్లుకొనుము అన్ని రాజ్యాంగములు దానిచుట్టే. సంస్థానమువారికమొండెనను నీజూదమును చాలకఠినముగా అడగ్రదొక్కదురని మనవి. లేకున్న ఎన్ని యెూకుటుంబములు పాడగును. ఈవివరములు నాకు సంపూర్ణముగా తెలిసినను భయముచే నింతకన్న హెచ్చుగా వ్రాయజాలను.

తన్నితే చచ్చెను

దిన్నె జాగీరు గ్రామములో భార్య మగనిపై చండకోపము తెచ్చుకొని యెగిసి బీజములపై తన్నగా వాడు ఎగిరిచచ్చెనట. శవమును డాక్టరు పరీక్షకై రాయచూరుకు కొంపోయినారు.

ఆలేరు వార్తలు

(విలేఖరి)

ఆలేరు, ౨౯-౧-౪౬

వ్యవసాయశాఖవారి భూముల వేలము

ఇచట వ్యవసాయశాఖవారు సుమారు ఇరువది సంవత్సరములక్రిందట పరిశోధక స్థానము (Farm) నెలకొల్పిరి. ఈ సంవత్సరారంభమువరకు పరిశోధనకృషులు చేయబడెను. ఇదియంతయు తోటభూముగా నుండెను. దానిని అకాలపు మహా తెమిలిగు శ్రీమాన్ పద్మనాభ అయ్యంగారు బాగుచేసి గోధుమ పైరు పండుటకు తగిన భూమిగా మార్చిరి. కొన్ని వత్సరములక్రిందట మరికొంతభూమి గైకొనబడెను. గతవత్సరమువరకు క్రమముగా పని జరుగుచుండెను కాని ఆలేరు పట్టణము గావునియు ధనవంతులు యున్నగు వారు వచ్చి వీక్షించిరియు, ఈ పరిశోధక స్థానమును వరంగల్లునకు మార్చిరి. అందువలన మున్నటిభూములు ఇండ్లు మున్నగునవి వేలము వేయబడెను. తోటలు దిగినభూములును, ఇండ్లును, హైదరాబాదు నగరవాసి కొనెను, కొద్దిపాటి చిన్నభూములను స్థానిక సాహుకారులు కొనిరి. ఇచట భువనగిరి తాలూకాలో గంజి నిర్మింపబడును. ఇంకను వివిధసామానులయొక్క గంజి కొటు ఉండును. ఊరిలో గాలివాటు సరకులను గట్టుటకే చుట్టుపట్ల సాహుకారులు భూమిని కొనియున్నారు. వేపంగలో గంజి సిద్ధమగును.

వడగిర్ని

ఈ మధ్య శ్రీ అక్కినేపల్లి జానకిరామారావు జాగిర్దారు గారు ఇచటనొక వడ్లగిర్ని నెలకొల్పియున్నారు. సుమారు రెండు నెలలనుండి గిర్ని నడుచుచున్నది. ప్రతిదినము మూడుపుట్ల వడ్లు దంచబడును. ఇందువలన పరిసర గ్రామములవారికి కొంత సౌకర్యము కలిగినది.

రైలు వేయబడునా?

ఆలేరు రైల్వే జంక్షనియగునని అనుచున్నారు. ఇక్కడి నుండి సిద్ధిపేట కరీంనగరము ప్రాంతము రైలు వేయబడునట. వరంగల్లునకుకూడ ఒకశాఖ వేయబడునట. ఇదియు నిజమగుచో ప్రజలయొక్క అదృష్టము పండినట్లే. అపుడు ఆలేరు మంచి వర్తక కేంద్రము అగుటలో సందేహము లేదు.

సప్తాహము

ఈ సంవత్సరము జిల్లాలో అధ్యయనోత్సవముతో బాటు సప్తాహముకూడ జరిగినది. ఇచట సప్తాహము జరుగక సుమారు ౨౦ సంవత్సరములైనను గావచ్చినది. నిత్యము ౩౦౦ మందికి అన్నదానము చేయబడినది. భజన మున్నగునవి యథాప్రకారముగా జరిగినవి.

మున్సిఫి

రాజాపేటలో కొలది వత్సరములనుండి మున్సిఫీయుండెను. ఇయ్యది లాభప్రదముగా లేదని రాజాగారు తీసివేసిరి.

సొమ్ములకై బాలికను కొడవలితో చంపుట

కొన్నిరోజులక్రిందట కాయి అను ౧౮ ఏండ్ల స్త్రీ ౧౨ ఏండ్ల వయస్సుగల బాలికను, గంగారాం మాతుని బోధన గ్రామము వెలుపల చంపినట్లు ఒకవార్త నిజామాబాదు జిల్లాలోచేరిన ఆ గ్రామమునుండి తెలియుచున్నది. హత్య కొడవలితో చేయబడెను. ఆసమయమున బాలిక పొలము కాచుచుండెను. చంపినపిమ్మట ౩ తులముల బంగారము ౨౦ తులముల వెండియు చేరి రూ ౯౦ లు వెలగల బాలిక సొమ్ములను వలుచుకొని కాయి పారిపోయెను. అయితే పోలీసులకు తెలియగా వారామెను పట్టుకొని సొమ్ములను లాగుకొనిరి. విచారణ జరుగుచున్నది. (బులెటిన్)

పడకదొంగతనము: సాధువు అరెస్టు

జనవరి ౨౧ వ తేదినాడు ఖమ్మంమెట్టు రైల్వే స్టేషనువద్ద సీతారాందాసను సాధువొకడు పడకతో తిరుగుచుండగా అనుమానముపై అరెస్టు చేయబడెను. ఆ సాధువు దిగిన రైలుబండిలోనే ప్రయాణము చేయు నొకడు తన పడక కనబడలేదని దోర్నకల్లు రైల్వే పోలీసులకు తెలియజేసెనట. వరంగల్లు పోలీసులు సీతారాందాసును ౧౦ నెలల శిక్షకు అతనిని సికింద్రాబాదు రైల్వేలకు సంబంధించిన మొదటితరగతి మేజిస్ట్రేటగు పి. జే. అండర్సనుగారివద్దకు తెచ్చిరి. అండర్సనుగారు ఆ సాధువును కఠినశిక్షను ఫిబ్రవరి ౩ వ తేదివరకు పోలీసుల వశమున నుండ నియమించిరి.

సాలానా అంజుమన్ కమేటి

(స్వకీయ విలేఖరి) ఖమ్మం ౨౯-౧-౪౬

౨౮-౧-౪౬ తేదిన ఖమ్మంమెట్టు సదరుబ్యాంకు భవనమందు పరపతిసంఘముల బహిరంగసభ సమావేశమైనది. పరిసరగ్రామములనుండి పలువురు విచ్చేసిరి. మ. రా. శ్రీ జములాపురము వెంకటేశ్వరరావు వకీలు గారు, కలవల రాజారాంగారు, మాటేటి రాజేశ్వరరావుగారు, బలరామయ్యగారు, తోటకూర వేంకట రామారావుగారు మొదలగు ప్రముఖులు విచ్చేసిరి. విప్పర్ల సీతారామయ్యగారు శ్రీయుత రాఘవ రెడ్డిగారిని అధ్యక్షులుగ ఎన్నుకొనిరి. . . . చాలామందికి ఉర్దూ తెలియనందున జనాబు మహమ్మదు తఖీయుద్దీన్ అంజుమన్ సదరు యినస్పెక్టర్ గారు ఉర్దూలో చెప్పుచుండగా శ్రీయుత తోటకూర వెంకట రామారావుగారిని తమ ఉర్దూవ్యాసము తెనుగులో చెప్పుమనగా శ్రీయుతులు చెప్పిరి. హిసాబుల బాబతు పర్చురాబడెను. శ్రీయుత కలము ర్వాలా రామారావుగారు ఉర్దూలో చాలాసేపు మాట్లాడి కొంతసేపటికి ఎరిపరి తెనుగులో చెప్పిరి. తరువాత రెండు ఘంటలసేపు వాదోపవాదనలు జరిగెను. సదరుచర్చ సభ్యుల అనుమతితో అవసరములేదని తీర్మానించిరి.

డైరెక్టర్ల ఎన్నికలు జరిగినవి. నన్ను యూనస్ పై అధ్యక్షునిగా ఎన్నుకొన్నందుకు కృతజ్ఞత నతుచు సభ ముగించిరి.

జనాబు మహమ్మదు తఖీయుద్దీన్ అంజుమన్ సబు యినస్పెక్టరు గారు వారి అనుచరులు సభ్యులపట్ల చూపిన ఆదరణ చాలా ప్రశంసనీయము.

జిల్లాలలో ప్లేగు

బీదరు జిల్లాలో ఉద్గీరు తాలూకాలో ప్లేగు తగిలినది. అప్పుడే యిద్దరు చచ్చిరి. ఎలుకలు పడుచున్నవి. ఉద్గీరు పట్టణమునుండి జనులు ఊరిబయటి శిబిరములకు లేచిపోవుచున్నారు.

యాద్గీరులో ప్లేగు తగ్గుచున్నను జనులు భయపడుచున్నారు. కాబట్టి మున్సిఫీకోర్టు అక్కడినుండి ౧౦ మైళ్లదూరమున నున్న సయ్యదుప్పడకు మార్చవలసి వచ్చినది. (బులెటిన్)

గుల్బర్గాలో నజరానాల దొంగతనము

కొన్నిరోజులక్రిందట దర్గాహజరత్ బందానవాజ్ సమాధి తాళముసు ఎవరో పగులగొట్టి తెరచిరని గుల్బర్గానుండి ఒకవార్త వచ్చినది. దర్గాభక్తులు నజరానాలు వేయు పెట్టె పగులగొట్టబడి యుండగా పోలీసులు చూచిరి. అందులోని డబ్బు ఎంతయుండినదియు లెక్కపెట్టబడి యుండనందున పోవుటచే నష్టమెంతియో నిర్ధారణ చేయవీలులేదు. ఈమధ్య సాహెబ్జాదా నవాబ్ అజంజా బహాదుర్ గారు దర్గాకు పోయినపుడు పెట్టెలో నజరానాలు వేసియుండెనట. దర్గా ఉద్యోగులందరు కొన్నాళ్లవరకు పనినుండి తీసివేయబడినారు. విచారణ త్వరగా జరుగుచున్నది. —బులెటిన్

తహసీల్దారు ఆఫీసు చప్రాసీ దొంగతనము

కొన్నిరోజులక్రిందట తహసీల్దారు ఆఫీసులో నొక చప్రాసీ రూ ౧౨౦౦ లను కాజేసి పారిపోయినట్లు జాల్నానుండి తెలియుచున్నది. ఈమధ్యనే ఆ డెక్కఫీసులో ఒక గుమాస్తా రూ ౨౦౦౦ లు హరింపగ అతనిని అరెస్టుచేసి జమానతుపై వదలిపెట్టియున్నారు. కేసువిచారణ ఔరంగాబాదుకు పంపబడినది. తాలూకాదారుగారి యొక్క యభిప్రాయములు గైకొనబడినవి. ఇప్పుడు తప్పించుకొన్న చప్రాసీ యింకను స్వేచ్ఛగా తిరుగుచున్నాడు. —బులెటిన్

జాబులు

తరువల వేంకటకవుల గ్రంథములు

(బళ్లు వెంకటశాస్త్రిగారి షష్ఠిపూర్తి మహోత్సవ సందర్భమున చందాల ప్రోగుచేసి రు ౧౨ లు (పదియారు రూప్యములు) అచ్చువేయించుటకు సిద్ధముగనున్న వారికి పై గ్రంథరాజముల ఎనిమిది వాల్యూములక్రింద అచ్చువేయించి ఆమారిది మాసాంతమువరకు ముట్టజెప్పవలెనని వాగ్దానము చేసియుండెను. పలువురు చందాదారులు పుస్తకముల విషయమై మైనది. పొచ్చరించుచున్నటులచే, చందాదారులందరి సౌకర్యార్థము షష్ఠిపూర్తి కమిటీవారి మూలమున ఈవిధి ప్రకటించుచున్నాను.)

మాటయిచ్చిన ప్రకారమే గ్రంథము లచ్చగుచున్నవి. ఇంతవరకును పాండవనాటకములు, దంభిపానము, సేతిభాగకతము మొదలగు గ్రంథము లచ్చగుట పూర్తియైనవి. తక్కిన గ్రంథములును త్వరలోనే తయారుకాగలవు. చందాదారుల మాటప్రకారమే గ్రంథసంపుటములు అందజేయగలము కాని, కాలముపూర్తి చేసుకొనవలెననుకొని రెండు మాసములు లెక్కపెట్టిన పట్టినిమ్ము. షష్ఠిపూర్తి సందర్భము గాని అప్పటి ప్రారంభించుటకు వీలులేకుండినందున, పుస్తక ముద్రణకు రెండుమూడు మాసములు ఆలస్యముగ జరుగునే అని వచ్చినందులకు ఈ ఆలస్యమునకు కారణమైనది. చందాదారులీ ఆలస్యము క్షమించి, కొంత యోపిక పట్టవలసినదని ప్రార్థించుచున్నాను. ఇట్లు

౨౯-౧-౪౬ హైదరాబాదు

ఒద్దిరాజు వేంకటరామారావు

షష్ఠిపూర్తి కమిటీ సభ్యుడు

'నన్నయ' చాలెంజిలు

ఇచ్చట శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయమున నన్నయవర్ధంతి జరిగిన నాటక చాలెంజిలు గమనించితిని. కవులు, కాంతముతోటిలు, సత్పాత్రములను, నిరంతర వాఙ్మయసేవకులును, విద్యార్థి జనప్రోత్సాహకులునగు శ్రీమాన్ సి.ఎస్. సుబ్బారావుగారు గ్రంథాలయ కార్యదర్శులు. అధ్యక్షపదవికి సంపాదించుటకు నానికొందరుల యుద్ధము. ఆయనయే ఉత్కృష్టమైన సభ్యతయు (Gentleman ness) సంస్కారము (Culture). యొక్క ప్రాతినిధ్యముతో ప్రజ్వలింపజేయుదురనో నాటకము కలుచుకొనియున్న వారందరికిని తెల్లము. ఇట్టి తియ్యనైన మన కిట్టజేసినందులకు భాషానిలయ కార్యదర్శులు వందనీయులు.

అయినను నాటకసభలో చర్చ వాదోపవాద విషయముగ పరిణమింపక తప్పనిసరిలేక పోయినది. శ్రీ పంతం ఆంజనేయులుగారు మొదలగువారు పత్రికాముఖమున నాటకద్వారా బహిరంగముగ ప్రయత్నించి ఆనాటిసభయొక్క విధానమునందు ప్రత్యేకత్వ మేమియులేదనియు, అంతయు సక్రమముగనే జరిగినదనియు, కార్యదర్శులు సమాధానము ప్రకటించి తమ వ్యాఖ్యానము వెలువర్చిరి. ఆనాటిసభకే తెంచిన వారిలో అధికసంఖ్యాకులు [నూటికి ౯౦ మంది] వ్యాపారస్తులు ప్రాయము గలవారలయినను ఆదయుటలగా గనిపించినది కాదు. ఏలయన వారందరును—విద్యావంతులు మహా తిరుగుబోతులు నానను, యువకులు అనుభవము లేనివారు ఇంతయే కొంచెము గ్రహించువారి సంఖ్య అత్యల్పమే కదా! శ్రీ పండిత ఆంజనేయులుగారి యుపన్యాసమే సార్థకమైనదిగాని మంత్రులు నాకు అనూహ్యమైన ఒక లేమి కలుగునని, శ్రీ కాకతం మునిగిరాములు ౧౦౮ అధ్యక్షులకును గంగని వాదము మున్నగువిషయములపైట పెట్టిరి.

వాటయుపన్యాసకులుగూడ (పెద్దలగు శ్రీ సీతారామయ్యగారు తప్ప) కొంతవరకు తొందరపడినవారే. నాయభిప్రాయము కొన్ని విషయములను, యొన్నికారణములపైన నైనను మనము నిర్ధారించి వమ్ముచేసి తప్పించుకోనవసరము అవితప్పని ఆచరించుటతోననే "మహాప్రసాద" మనుట హిందూయువకధర్మము. పెద్దలయెడ గౌరవసమయములయెడ యువకులు చూపవలసినధర్మము అట్టిదియే. "మహాప్రసాదము" యనెడి నన్నయప్రయోగము తప్పకొనిన అధ్యక్షులును డివినప్పుడు శ్రీ నారాయణశాస్త్రిగారలు యొప్పుకొన్నారేమో! "మాశాస్త్రిగారంటారా... ... కాని నేనుగూడా" అని అధ్యక్షులు నివర్ణనమే చూపిరి. ఇంకవేరు విద్వాంసులేవిగాన యును ఇవ్విధముగనే లక్ష్మీ రంజనముగారును తొందరను చూపిరి.

ఏదయినను ఆనాడు జరిగిన చాలెంజిలును మాత్రము సభికులందరును నాటకారిక్తమైనంత ఉత్సాహములతో సెలవిచ్చి చూచుచున్నాము. శాస్త్రిగారి ఉపన్యాసము ప్రత్యేకముగా ప్రకటింపబడినచో తగిన సమాధాన మొసంగవచ్చునని అధ్యక్షులవారి చాలెంజి, శాస్త్రిగారి ఉపన్యాసము ప్రకటింపబడినను గూడ చాలారోజులైనను కాని జవాబురాలేదు.

అధ్యక్షులవారు ఇతరకార్యములయందు నిమగ్నులై యీవిషయమును మరచియుందురని తలంచి, పెద్దలగు వారిని జాపకమునకు మనవిచేయు భావించి వినయపూర్వకముగ తలతో చేతులుజోడించి శ్రీవారికి తమచాలెంజిని జాపకము చేసి ప్రార్థించుచున్నాము. శ్రీవారు యుక్తమైనదని అనుగ్రహించి యీ యుపన్యాస ఖండన ప్రకటనమూలమున తమ విద్వత్ప్రకాశమును వెదజల్లజేసి, తమ యధార్థాభిప్రాయమును లోకమునకు వెల్లడిచేయుదురుగాక!

ఈ సందర్భమునే పెద్దలగు శ్రీ సీతారామయ్యగారు తమ యమూల్యపరిశోధనా ఫలితమును ప్రకటించుచు తమ చాలెంజీ ప్రకారము మాకు తెలుపవలసినదిగను, శ్రీ లక్ష్మీ రంజనముగారు తమ యుపన్యాసమును పత్రికలలో సాక్ష్యమైనదిగా శీఘ్రముగ ప్రకటింతురుగాకయని కోరుచున్నాము.

ఒక కుతూహలుడు

పత్రికసెలవు

రాబోవు సోమవారము త్రయోదశినాడు శివరాత్రియగుటచే మా పత్రిక వెలువడదు.

వ్యవస్థాపకుడు

హెచ్చరిక.

విలేఖరులకు వ్యాసకర్తలకు

వార్తలు వ్యాసములు పంపువారు కవరు బరువును సరిపోయినంతవరకు తగిన టిక్కట్లు అంటించిపంపవలయును. చాలాఉత్తరములు బేరంగులుగావచ్చుటయు వాపసు చేయుటయు తటస్థించుచున్నది.

ఇట్లు

గో. ప. సం

చందాదారులకు

ఈ క్రింది నెంబర్లుగల చందాదారులకు పత్రికను వి. పి. గా పంపుచున్నాము చందా ధనము చెల్లించి పత్రికతీసుకొనగలరని ప్రార్థన.

(ప్రత్యుత్తరము వ్రాయువారు తమ పత్రికపైన చిరునామా చీటి ప్రక్కనయుండు నంబరు వేసి వ్రాయుదురుగాక

౪, ౭౯ ౧౨౨, ౯౬, ౧౯౯, ౨౧౫ ౭౦౩, ౩౨౫, ౪౫౪, ౨౪౪ ౩౬౯, ౭౦౯, ౭౧౭, ౭౨౫ ౭౨౬, ౩౧౯, ౧౨౬, ౭౧౦, ౭౨౧ ౭౧౫, ౧౦ ౫౯౯, ౬౪౦, ౭౦౧, ౬౩౫, ౩౩౭, ౧౪౪, ౨౪ ౭౩౬,

మేనేజరు

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సం॥ మాఘ బ॥ ౯

గు రు వా ర ము

నటరాజన్‌గారిసలహా

—:(౦):—

భారత సంస్థానాధిపతులను బ్రిటిషుయిండియానుండి చేయబడు తీవ్రాందోళనలనుండి రక్షించు సదుద్దేశ్యముతో ఇండియా ప్రభుత్వమువారు నిర్మించిన శాసనము యిపుడుఇండియా శాసన సభవారిచే చర్చింపబడుచున్నది. కాబట్టి సమయమునకు ఆ చిత్తుచట్టమును గూర్చి శాసనసభ వారు నిర్ణయము చేయకపూర్వమే భారత సంస్థాన ప్రజామహాసభవారు ఆవిషయమునసే తమయభిప్రాయమును శాసనసభవారి హృదయమునకు దెచ్చుటకై ఢిల్లీలో ప్రత్యేక సమావేశమును జరిపినారు. ఆ సమయమున అధ్యక్షస్థానమునుండి "ఇండియన్ సోషల్ రిఫార్మరు" పత్రికయొక్క సంపాదకుడగు కె. నటరాజన్‌గారు సంస్థానాధిపతులకును పత్రికాధికారులకును ఇచ్చిన సలహా ప్రస్తుత పరిస్థితులకు అత్యంతయుక్తముగా నున్నది. ఇదివరకుండిన ద్వేషభావప్రేరితముగాక సద్భావప్రేరితమైనట్లు తోచగలదు.

సంస్థానములలో ప్రజలమేలును పెంపొందించు మంచి ఉద్దేశ్యముతో అభివృద్ధికరములైన పద్ధతులను అవలంబించు ప్రభువులు గలవికూడ నున్నవి. అట్టి సంస్థానములు పత్రికావిమర్శము నకు భయపడవలసినదిలేదని నటరాజన్‌గారు చెప్పిన మాటనిజము ఉదాహరణార్థము మైసూరులో ప్రభువును ప్రజలు ఎక్కువగౌరవముతో జూతురు; బరోడాలో సాంఘికాభివృద్ధికరములైన ఏర్పాట్లు ప్రశంసనీయములు. ఇట్లేమరికొన్ని సంస్థానములను నటరాజన్‌గారు పేర్కొనినారు. మన ఘనత వహించిన నిజాం ప్రభువుగారినిగూర్చి జెప్పుచు "నిజాంగారుకూడ కాలానుసారముగా నడచుటకు యత్నించుచున్నారు" అని నటరాజన్‌గారు పరిశీలించిరి మన రాష్ట్రమందలి ప్రజల అభిప్రాయములను పట్టజూచినను ప్రభువుగారు దయామయులనియు క్రిందియధికారులవలన కలుగుచున్న కష్టములనువారు నిష్పక్షపాతముగా తీర్చగలవారనియు సమ్మకమిప్పటికిని దృఢముగా నున్నట్లు తోచగలదు.

ఇటువంటి సంస్థానములలోనైనను కొంతవరకు రాజకీయముగా వెనుకబడియుండుట కాలగతిచే ప్రజలకు ప్రజాప్రతినిధి యుక్తములగు శాసనసభలు ననుత శాసనసభలనుండి ఎన్నుకొనబడిన మంత్రుల సలహాతో రాజ్యముపాలించు పద్ధతినను అభిలాషనాటుకొనినది. ఈ అభిలాషలో తప్పేమియు లేకపోగా, అవర్పాట్లను అంగీకరించుటవలన సంస్థానాధిపతులకు విశేషమైన భారము చింత తగ్గుటయేగాక నటరాజన్‌గారు చెప్పినట్లు పత్రికలు చేయువిమర్శను సహింపవలసిన నిర్బంధముకూడ తగ్గగలదు. కాబట్టి ఆవిధమైన రాజ్యాంగములేని సంస్థానములన్నిటిలోను ఆయా ప్రభువులు దానిని సాధ్యమైనంత త్వరలో స్థాపించుటకు శ్రద్ధతోను సంతోషముతోను యత్నించుట మంచిది.

ఇక అభివృద్ధిమార్గముల ద్రోక్క ప్రజలను పీడించు తదితర సంస్థానములు నేర్చుకొనవలసిన దెంతయోగలదు; తమ ప్రజలను సంతృప్తులజేయుటకును తమరాష్ట్రములలో ఆందోళనలను శాంతింపజేయుటకును వారుచేయవలసినవవి చాలా గలదు. వారు ప్రజలమేలును పరిపాలనయొక్క ముఖ్యోద్దేశ్యముగా నుంచుకొననన్నాళ్లుపైగా ప్రజలను పీడించి వేధించి తమతుచ్ఛ విలాసములను సంతృప్తిపరచుకొనుచుమై మఱచియుండుదున్నాళ్లు వారిస్థితి చింతనీయముగనే యుండును.

అయినను పత్రికలు అట్టిసంస్థానముల ప్రభువులపై కసిదీర వ్యక్తిదూషణ చేయుపద్ధతి నవలంబించుటవలన నుంచిప్రయోజనము కలుగజాలదు. బెదరించి లొంగదీసినరాజు ఎంతకాలము ప్రజలకుమేలుకలిగించుపనులను జేయును పత్రికలు చిరకాలము ప్రజలసేవజేయుచు ఉండుటకు గౌరవనీయములగా విమర్శలను జేయుచుండవలెను. సంస్థానములును తమతమ రాష్ట్రములలో అటువంటి పత్రికలకు అన్యాయమైన ఆటంకములు కల్పించకుండుటమంచిది. ప్రజాభిప్రాయము సరిగా తెలుసుకొనకయే ప్రభుత్వమువారు తమ విధానములను నిర్ణయించుట శ్రేష్ఠమైన పద్ధతిగాదుకదా పత్రికలు ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయమును తెలియజేయు సాధనములు. కాబట్టి నటరాజన్‌గారి సలహాతోగూడ మేముచెప్పునదేమనగా ప్రజాభిప్రాయమును సరిగా తెలియచేయుటకుగానుఆయా ప్రభువులు తమతమ సంస్థానములలోని పత్రికలను అనవసర నిర్బంధములు పెట్టక పోషించుట యుక్తము.

కీ॥ శే॥ ఏ. రంగస్వామయ్యంగారు.

హిందూపత్రికాసంపాదకులగు ఏ. రంగస్వామయ్యగారి మరణము భారతీయపత్రికా ప్రపంచమునకు గొప్పనష్టము. హిందూపత్రికకుయిపుడుగల గొప్పఖ్యాతియు పలుకుబడియు చాలవరకు రంగస్వామయ్యంగారి సంపాదకత్వము వలనకలిగిన ఫలములేయని అందరును అంగీకరించిన విషయము. వారు పాఠకులకు ముఖ్యములును వారువిశేషముగా కోరునవియు అగువార్తలను రాబట్టి ప్రచురించుటయందు బహుసమర్థులు. అభిప్రాయములలో ఒకరితోడ్పాటు నపేక్షింపని మేధావులు. వారిఅభిప్రాయములు కూలంకషవిజ్ఞానచిహ్నములు గౌరవపాత్రములు.

రాజ్యాంగమునకు సంబంధించిన విషయములందును ఆర్థిక సమస్యలకు సంబంధించిన విషయములందును వారొక ప్రమాణమైనారనవచ్చును. భారత శాసనసభలో ఆర్థికమంత్రి తమ వాదము సమర్థించుకొనవలసిన సందర్భములలో రంగస్వామయ్యంగారు ఇట్లుచెప్పిరి అనుటయు, రెండవ గుండ్రబల్ల మహాసభకు కాంగ్రెసు పక్షమున గాంధిమహాత్ముడు పోవునపుడు రంగస్వామయ్యంగారిని తోడుగా పిలుచుటయు, సహాయనివేదికయు ఇత్యాదికములన్నియు ఇందుకు నిదర్శనములు.

రంగస్వామయ్యంగారి రాజకీయాభిప్రాయములు కాంగ్రెసు అభిప్రాయముతో సరిపడకపోయినను ఇప్పటికిని గాంధిమహాత్ముడు "వారి మరణము హిందూపత్రికకే గాక కాంగ్రెసుకును దేశమునకు కూడ నష్టము"ని చెప్పుటవలన ఈ సుప్రసిద్ధుని మరణము భారతీయులందరికిని ఎంత విషాదకరమో గ్రహింపవచ్చును.

ఎలుగుబంటుతో నిరాయుధునిపోరు

కొన్నిరోజులక్రిందట జనవరి ౨౭వ తేది ఉదయం జనగామ తాలూకాలో చేరిన నాగపూరు గ్రామవాసి కామయ్య అను నతడు ఎడ్లకట్టెకొరకై గ్రామమునకు సమీపమునను న్న ఒక యడవికిపోయెను, అతడు కట్టెకోయుచుండగా చిన్న బండి కాళీనప్పుడు వినబడెను. తలయెత్తి చూడగా ఎలుగుబంటు భయముతో కామయ్య ౨౦ అడుగులదూరము పోవులోగానే ఎలుగు అతనిని కలిసికొనెను. అతనిపైబడి ముక్కుమొగము పీకివేసెను? కామయ్య తనదగ్గరనున్న ఒక్క కట్టెతో ఎలుగునుకొట్టెను కానిదానికిమరింతకోపమువచ్చెను. ఇట్లు కొంతసేపు ముఖమంతయు గాయపరిచి ఎలుగు తనదారినబోయెను. కామయ్య నెత్తురుకారుచు యింటికివచ్చెను. ఇపుడు సికింద్రాబాదు కె. ఇ. యం. ఆస్పత్రిలో చికిత్స పొందుచున్నాడు. కొంచెము నెమ్మదిగానున్నదని కామయ్యనుచూచిన మరొకడు మా ప్రతినిధికి తెల్పుచున్నాడు.

జిల్లాపోలీసులవార్తలు

వరంగల్లా పోలీసు శాఖాధికారి సింద్రిగ్రామములోకాశీబాయి అను నాకొక దస్తుక ఇంటిలోనికి చొరబడినారు

గుల్బర్గా జిల్లాలో నాగ్రేగాం పోలీసు ఠాణా యుండు చోట సంగప్ప మరికొందరు కలసి పోలీసుపటేలు సిద్ధప్పను లాఠీలతో కత్తులతోను కొట్టిరి విచారణ జరుగుచున్నది.

పత్రికాస్వీకరణము

రంధ్రాన్వేషి

"రంధ్రాన్వేషి" నిజముగా రంధ్రాన్వేషి. ఒక ప్రహసనము శ్రీ. శే. చిల్లా శేషగిరిరావు గారి పుస్తకము పైది. రంధ్రాన్వేషణమున్న ఆంధ్రులకు పలువురికి నరదా. దానికి తగినట్టు చందా సంవత్సరము ౧ కి రూపాయి. వెలుగులో ౧-౪-౦ చక్కగా వ్యాపింపవచ్చును. ఒక జన్మారణము నరదా. నరదాలో కొంత ఉపయోగము కలదని భయము మాకుగలదు. దానినుండి కొంత వదులునుగాక!

సంపాదకుడు. యం. కె. ఎ. ... రెడ్డిగారు, ప్రభాత ముద్రణాలయము. రాయచోటి. ...

గో. ప. సం

హైదరాబాదు కార్పొరేషను సభ

భూకంప బాధితులకు సానుభూతి

గాంధిగారి వినతిపత్రమునెడ ఉపేక్ష

(౦)

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను (పురపాలక సంఘము) పింగిలి వెంకట్రామారెడ్డిగారి అధ్యక్షతన జనవరి ౩౧వ తేదివాదును ఫిబ్రవరి ౧ వ తేదినాడును సమావేశమై క్రింద సూచింపబడిన పని జరిపెను.

నా హైజ్ఞా. దా. నవాబ్ ముకర్రంజాహ్ బహాదర్ మీర్ బరకత్ అలీఖాన్ జన్మోత్సవ సందర్భమున పురపాలక సంఘము హైదరాబాదు ప్రజల తరఫున వారి సంతోషమును తెల్పు వినతిపత్రమును సమర్పించిరి. మహా ఘనత వహించిన నిజాంగారు అపత్రమును అంగీకరించుట కనుగ్రహించినట్లు తెలియజేయు జాబు ఆసమావేశములో చదువబడెను.

• మునిసిపల్ కమిషనర్ గారిమోటారుకొరకు „భీమా” చేయించుటకై స్థాయిసంఘము శిఫారసుచేసిన కర్చు రూ. ౨౫౦ లు మంజూరి చేయబడెను.

గత సంవత్సరము గౌరవ కార్యదర్శిగా పనిచేసి యుండిన రాజా త్ర్యంబకరావుగారు తృప్తికరముగా పనిచేసియున్నందున తోచినంతన రూ ౩౦౦లు మొదలుకొని రూ ౫౦౦ వరకు వృద్ధియగు జీతముతో పురపాలకసంఘ కార్యదర్శిగా నియమింపబడుటకు స్థాయిసంఘము గావించిన సిఫారసు కార్పొరేషనుచే అంగీకరింపబడెను.

కార్పొరేషను సభ్యులకు ౧౩౪౩వ ఫసలీలో ఆలవెన్సుగా రూ ౨౨౦౦లు ఆదాయవ్యయ పట్టీలో నే చేర్పబడవలెననియు స్థాయిసంఘము శిఫారసు చేసి యుండెను. ఆసిఫారసు అంగీకరింపబడెను.

౧౯౩౦ వ సంవత్సరములో బ్రిటిష్ చక్రవర్తిగారి కుమారులు వేల్సు యువరాజుగారు హైదరాబాదునకు వచ్చినపుడు నగరములో శాలిబండనుండి ఫలక్నుమావరకు విద్యుచ్ఛక్తి దీపములు (యలెక్ట్రీ) వెలిగింపబడెను. ఆఖర్చు ఎవరిచ్చునది అప్పటినుండి విచారణలో నుండెను. పురపాలక సంఘము దాను చెల్లింపవలెనని తీర్మానించెను. ఆతీర్మానము అర్థిక శాఖచే రాజకీయశాఖకు తెలుపబడెను. ఈమధ్యన స్థాయిసంఘము యొక్క అభిప్రాయము విచారింపబడెను. మరల యిపుడు కార్పొరేషనువారు అఖర్చుభరించ కూడదని తీర్మానించినారు;

సభవారు నగరములో కొన్నిరోడ్లలో విద్యుచ్ఛక్తి దీపముల నేర్పాటుచేయుటకుగాను రూ ౨౭౩౯౫ ల వరకు ఖర్చుపెట్టువిషయమును చర్చించిరి. కాచిగూడలో వ్యక్తిగత హక్కుల విషయముపై సూచన అంగీకరింపబడెను.

ఈమధ్య వచ్చియుండిన భూకంపముచే కష్టపడుచున్న వారికి హైదరాబాదు ప్రజల పక్షమున సానుభూతిని తెలుపుచు వారికష్టముల నుపశాంతిజేయుటకై ద్రవ్యము వసూలు చేయవలెననెడు తీర్మానమును అర్. యస్. నాయక్ గారు ఉపపాదించిరి. అది ఏకగ్రీవముగా అంగీకరింపబడెను.

గాంధిమహాత్ముడు హైదరాబాదు నగరమున వేంచేసినపుడు హైదరాబాదు కార్పొరేషనువారికి వినతిపత్రము నర్పించవలెనను తీర్మానమును వామన్ నాయకుగారు ఉపపాదించిరి. కాని వారే మరల దానిని ఉపసంహరించుకొనిరి.

హైదరాబాదు దొంగ

బొంబాయిలో అరెస్టు

హైదరాబాదునగర పోలీసువారికి „మహబూబా” యను బొంబాయిలో అనుమానము వలన అరెస్టు చేయబడినట్లును అతనివద్ద రూ౫౦౦ విలువగలనగలుండినట్లును బొంబాయిపోలీసు కమిషనరు తెలియజేసినారు. ఆసామి హైదరాబాదులో సుల్తాన్ సాహీలో మహమద్ అలీఖాన్, జాగీర్దారు గారి దని అమహబూబా బొంబాయి పోలీసులకు చెప్పినాడట. ఈవార్త చేరగానే హైదరాబాదు పోలీసులు ఇక్కడ జాగీర్దారును విచారించిరి. అనుమానితుడు ౨వారముల క్రిందట తన వద్ద నౌకరుగానుండె వారిబోయెననియు, సదరును పైనగలు లక్షింపట తాను శననగల పెట్టెను తెరచిచూడగా రూ. ౧౨౩౦ల విలువగల నగలు లేకుండెననియు; తనసొత్తును ఎవరో దొంగిలించుటవల్ల మాయమైనదని అనుమానించుటకు హేతువు కనబడనందువలన ముందుగా తాను పోలీసులకు తెలియజేయలేదనియు జాగీర్దారు చెప్పెను, హైదరాబాదు పోలీసువారు బొంబాయి పోలీసువారికి ఈవిషయములను తెలియజేయుచు నేరస్థుని తమకు అప్పగింపవలెనని కోరిరి. అనుమానితుడు హైదరాబాదునకు తీసికొని రాబడినపుడు దొంగతనమునకై న్యాయస్థానములో విచారణ జరుపబడును.

తుపాకిమందు ప్రేలుడులు

చావు, గాయములు

కొన్నిరోజులక్రిందట హైదరాబాదు నగరములో దూద్బావిలిలో నుండు బుచ్చమ్మ, ముత్తమ్మ అను మాలినులు బొలారాం, బాలమ్మ అను ఇలు నర్సిఖాన్, నేలదచ్చిన తుపాకిమందును నూరుచుండగా అందున్న పేలి ఆ స్త్రీ లిద్దరికిని గాయములయ్యెను. ౧౦౨ సం॥ లవయస్సుగల బుచ్చమ్మకొడుకు తల్లినిచూచుటకై అచటికి వచ్చియుండెగా అతనికికూడ మోకాలు మొదలగు భాగములు కాలిపోయెను. గాయపడిన వారందరు అస్పత్రిలో చేర్చబడిరి. అయినను బాలుడు చనిపోయెను. నగరములో కొత్వాలు విచారించి వైద్యకమైన మరణమని తీర్మానించెను. పంచాయతి సభ్యులు ప్రేలుడు గలుగుటకు అంతమునందే తుపాకిమందులో చిన్నచిన్న రాళ్లు పడియుండవలెనని దీనిమీద విచారములను కనుగొనిరి.

ఇప్పుడు నాయుడు అను ముళ్ళకలిలో రామయ్యయను మాలివాడు ఎరువింపు, తుపాకిమందుతో పనిచేయుచుండగా నది ప్రేలెను. అతని ఎడమచేతి వ్రేళ్లు రెండు విరిగెను. శరీరముపై ఇతరచోట్లకూడ గాయములయ్యెను. అతనిభార్య అరనిలోనూచి పనిచేయుచుండగా దానికిమొహమునందు గాయములయ్యెను. గాయపడినవారు ఉస్మానియా దవాఖానలో ఉన్నట్లుకి గొంపోబడిరి. —బాకెటిక

ఒక హైదరాబాదు వకీలుపై నేరము

రెండువారములక్రిందట హైదరాబాదు నగర మూడవ మేజిస్ట్రేటుగారగు అబ్దుల్ హమీద్ఖాన్ గారు నగరపోలీసుల ఇచ్చిన వకీలు మహ్మద్ హనీఫ్ పై మోపిన నేరమును విచారించుటకు ప్రారంభించిరి. నేరపు వివరములివి. ఈవకీలు అక్కన్నలో సరిహద్దు లేని పడిన సాగాలి పనవారుండాడి చూప్రభుత్వముయొక్క రాజకీయ శాఖ నవాబు సరజాద్ హసన్ అలీమిర్జా బహాదర్ గారికి ముఖ్యాల అనుమతి పైన అనర్హలో కొంతభూమి ఇవ్వబడునట్టి ఉత్తరువును తాను కావలెను ఉమాన్నివిచారించి నివసించిన తానిచ్చినారనియు చెప్పెను. మిర్జాగారు వానికొరకు అంగీకరించి రూ ౧౦౦ లు అనుగ్రహించగా పుచ్చుకొనిన పత్రమును తీసికొనెను. తెలంగాణ విక్రయము విషయము సెలవుపొగా పుస్తకము వ్రాసినారు. సెల విధము. మిర్జాగారికి ఉమామహ మనసులేదని వకీలుగారి నడిగెను. ఏమోమాటచెప్పి తృప్తిపరచెను. వివిధంగా

పత్తి పారిశుద్ధ్యము

రంగస్వామయ్యంగారి మరణము

రజాఖరద్ కోర్టుఆఫ్ వార్డ్సులో చేర్చుకొన బడుట

కాశ్మీరములో అల్లరులు

[illegible]

ఢిల్లీలో మునల్మానుల ఆందోళనము

[illegible]

ఝాబువా సంస్థానములో గడబిడ

[illegible]

అఖిలభారత సంస్థాన ప్రజా మహాసభ

సంస్థాన రక్షణ శాసన విమర్శకై ప్రత్యేక సమావేశము

[illegible]

[illegible] భారత సంస్థాన రక్షణ శాసనము

[౧] ఎంతమాత్రము అవసరమైనది కాదు, ఎంతమాత్రము కోరబడియుండలేదు,

[౨] ప్రజా స్వాతంత్ర్యముపై ఆక్రమమైన దాడి,

[౩] భారత సంస్థానములలో విదేశీయ ప్రభుత్వమును మద్దతు పాలనమును శాశ్వతము చేయునట్టిది,

[౪] సంస్థాన ప్రజలు తమ హక్కులను [illegible] సాధనమును లేకుండ చేయుచున్నది.

(౫) దాని ఉద్దేశ్యమును అదే భంగపరచుచున్నది

(౬) [illegible] భావమునకు విరుద్ధము

[illegible]

జాతీయ పతాకమును మైసూరు నిషేధించుట

[illegible]

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు.

మూలధనము	రూ 3,36,00,000
వసూలైన మూలధనము	[illegible]
రిజర్వు "	౨౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో తమ్ము దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థము [illegible] రూ ౧౦౦౦ రూ [illegible] అంతకన్న ముక్తప్రతిబింబములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు [illegible] పాలిసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కనుండి తీసికొనబడుట

మా [illegible] అనుకూలముకై (క్రొత్త సేవింగ్సు బ్యాంకును) తెరిచెట్టినాము. అందుం [illegible] చెక్కులద్వారా తీసికొనవచ్చును.

[illegible] ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా [illegible]

[illegible] హైదరాబాదు (దక్కను).   రెసిడెన్సీ, సికిందరాబాదు (దక్కను).

ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడు

సం॥ ౧౮౯౭ లో స్థాపితము

[illegible] మార్చి [illegible] ముందు [illegible] పాలసీలపైన వర్సు ఇంటరిమ్ [illegible]
ఈ క్రిందివిధముగ వృద్ధిచేయబడినవి.

యావజ్జీవిత భీమాప్లానుపై	యండోమెంటు భీమాప్లానుపై
సంవత్సరమునకు	సంవత్సరమునకు
రూ ౧౦౦౦ లకు రూ ౧౬	రూ ౧౦౦౦ లకు [illegible]
హెడ్డాఫీసు	అల్లుమ్ భారుచా
యంపైర్ ఆఫ్ యిండియా లైఫ్	అండుకంపెనీ
బిల్డింగు బొంబాయి	మానేజర్లు
Head Office	
EMPIRE OF INDIA LIFE	ALLUM BHARUCHA & Co *
Building Bombay	Managers

Apply for prospectus to
ప్రాస్పెక్టసు [illegible] వివరములకు క్రింది చిరునామాకు వ్రాయుడు

వి. యన్. పురోహిత్
బ్రాంచి సెక్రటరి
V. N. PUROHIT
Branch Secretary
Residency, Hyderabad-Deccan



స్వతంత్రము పొందుటకు

[illegible] ఆరోగ్యము [illegible], [illegible] విచారము [illegible]
స్వతంత్రత పొందుటకు
స్టార్ పాలిసీ తీసికొనుడు.

1 [illegible]	4 [illegible]
2 [illegible]	5 [illegible]
3 [illegible]	6. [illegible]

మా విజయ ముఖ్యసూత్రము

సంవత్సరా:— మా వడ్డీలు [illegible]
[illegible] లాభములు ప్రతి [illegible] కలవు.
[illegible] ప్రమాదములవలని లాభములుగలవు.
మా [illegible]
పాలసీలు [illegible]

[illegible]

ది స్టార్ ఆఫ్ ఇండియా [illegible] అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(మద్రాసు)

బ్రాంచి: హనుమకొండ.

ఆతంకనిగ్రహ మాత్రలు


ఇప్పటి బలవర్ధకౌషధములలో కెల్ల శ్రేష్ఠము.

ఉపయోగాలు

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

3౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల [illegible]
[illegible]

కామశాస్త్రము
చదువుడు
ఆతంకనిగ్రహ ఫార్మసి
26 బ్రాడ్వే మద్రాసు.



విత్తనములు

వర్ష, చలికాలముల కొరకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును. తొందరగా ఆర్డరులు పంపుడు. తోటలువేయు విషయమున సలహా ఉచితముగా యివ్వబడును.

ఎం. ఆర్. సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు
(మాజీ హార్టికల్చరల్ సర్వేఆఫీసర్ [illegible])
ది పాయినీర్ హార్టికల్చరల్ యినిస్టిట్యూట్
[illegible], రెసిడెన్సీరోడ్డు, హైదరాబాద్.

[illegible] సికింద్రాబాద్.

వచ్చినవి.   వచ్చినవి.

రామవాసు   నాటకము సెట్టు

తెలుగు భాషలో [illegible]
[illegible]

[illegible]:—   బి. జి. [illegible]
[illegible] హైదరాబాదు (దక్కను)

శ్రీ కృష్ణాభవను హోటల్

[illegible] హైదరాబాదు

[illegible]

కే. యస్. కృష్ణయ్య [illegible]

Krishna Bhavan Hotel.

వర్తకులకు బోధము

గోలకొండ పత్రికయందు [illegible]

[illegible]

[illegible] గోలకొండపత్రికా [illegible], అని వ్రాయుడు.